తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్: రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
26 జూలై 2025
సంపుటి : 2
సంచిక : 345
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

- ఓఎంసీ కేసులో నిందితురాలిగా శ్రీలక్ష్మి
- కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబిఐ విచారణ
- రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

2లో



## ఐదోరోజూ సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు
- లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ

2లో



## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

- ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కామారెడ్డి,(తరంగాలు) : సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్ట లు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతు న్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమ ర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు

మిగతా 2లో

## బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మిగతా 2లో

హైదరాబాద్(తరంగాలు) రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు



తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని



2లో

## తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణల

## తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

- బిసిరిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బిజెపి
- కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాలం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




న్యూఢిల్లీ,(తరంగాలు) : ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్దంగా కులగణన చేశాం..

మిగతా 2లో

## పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి, (తరంగాలు) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు, 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు



కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమ ందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో

- మిగతా 2లో పేజీలో



2లో

## 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

- ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు
- వెల్లడించిన విదేశాంగ శాఖ



## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు

వివరాలు 2లో
మిగతా

జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper



## పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

(మొదటి పేజి (తరువాయి)

అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు %ఎఱతీవవషశీతీఝజూఎఎషవశ్రీటఝతీవవఏస్త్రఝఅశ్రీ.షశీఎ% మెయిల్ కు గాని, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.;

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

హైదరాబాద్,జూలై25 ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఏపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి ఆమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది.

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

న్యూఢిల్లీ,జూలై25 పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్‌ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు.

## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,జూలై25 తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11,12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్ట్ 18 నుండి 21 వరకు కాలేజీల్లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి వుంటు-ందని అన్నారు. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్ట్ 4 నుండి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16,17 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, 22 సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుండి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది.

# తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

(మొదటి పేజి (తరువాయి)

సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లీంల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోముస్లీం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు- తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్





(మొదటి పేజి (తరువాయి)

ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు.

కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు..

50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు..

# 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

న్యూఢిల్లీ,జూలై25 ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది.

## బిసి రిజర్వేషన్లు తప్పల తడక

కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు..

## తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

హైదరాబాద్,జూలై25: సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీ-ఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు-హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు.

ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు- సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పాడని అన్నారు. శుక్రవారం కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై

ఢిల్లీలో పెద్ద పంచాయతీ అవుతుందని పేర్కొన్నారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్‌పై తేల్చేవరకు కేబినెట్ మీటింగ్‌కు రామని మంత్రులు చెప్పారంట అని అన్నారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు

# జిల్లాలో ముమ్మరంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

- యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు



మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 25, ( తరంగాలు)
శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేకతనిఖీలునిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు,ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలోని అన్నిమండలాలలోఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు, ఈసందర్భంగాదు కాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సినఅవసం ంలేదన్నారు,ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు, కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు,

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు


**-భారీగా తరలివచ్చిన భక్తులు**

**-స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**



గణపురం, జూలై 25 తరంగాలు:
శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ
కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శు క్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ లో దోస్తు ప్రత్యేక విడత ప్రవేశాలు



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై. 25, (తరంగాలు)కేసముద్రంలో డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ (దోస్త్) ప్రత్యేక ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. రాజు తెలిపారు.ఈనెల 25 నుండి 31 వరకు కళాశాల లో రిజిస్ట్రేషన్ చేసుకుని బి.ఎ, బి. కామ్, బీ.ఎస్సీ కోర్సులలో ప్రవేశం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.వివరాలకు 7780701084, 7995911680 నంబర్లను సంప్రదించాలని తెపిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదే...

## తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య...



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై. 25, (తరంగాలు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శుక్రవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఖమ్మంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మెరుగ్గా ఉండాలని, పాఠశాల గోడలపై అవసరమైన చార్టులు అమర్చాలని, కిచెన్ షెడ్, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్,వాటర్ టాప్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యుడైస్, ఎఫ్ఆర్ఎస్,అపార్, అడ్మిషన్స్ వివరాలు 100 శాతం అప్డేట్ చేయాలని, ఎండిఎం,స్టాక్,అటెండెన్స్, అడ్మిషన్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ మెయింటైన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు అంకిత భావం,వృత్తినిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా ఆర్పీలు వట్నాల సత్యనారాయణ, రామారావు పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరి గోపాల శ్రీధర్,బేరువాడ, అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి, బత్తుల శ్రీధర్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తోపాటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో పదోన్నతులు





మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 25, ( తరంగాలు)మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలోని ముగ్గురు పోలీసు అధికారులకు ఇటీవల పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా పదోన్నతులు పొందినవారు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అలాగే కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు చెందిన 1990 బ్యాచ్‌కు చెందిన ఆర్. సాదయ్య (పీసీ నెం. 2106), హెడ్ కానిస్టేబుల్ పదవిలోనుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఐ గా పదోన్నతిపొందారు.మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జి. కృష్ణ నాయక్ (పీసీ నెం. 2178), 1990 బ్యాచ్‌కు చెందినవారు, హెడ్ కానిస్టేబుల్ పదవిలోనుంచి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ కు చెందిన టి. కుమారస్వామి (పీసీ నెం. 2067) కూడా హెడ్ కానిస్టేబుల్ పదవిలోనుంచి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఐ పదోన్నతి పొందారు.జిల్లా ఎస్పీ వారందరికీ అభినందనలు తెలియజేశారు. కొత్త పదవుల్లోమరింతనిబద్ధతతో,సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన, నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు.ప్రజలతో మమేకం అయ్యే విధంగా పని చేయాలి.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా బలపరచాలి.సేవలో నిష్ఠ, నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలి.యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలి.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారి సేవలుమరింతఅవసరమవుతాయని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీనివాసరావు



గణపురం, జులై 25, తరంగాలు:గణపురం మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావు ను రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్యనిర్వాహ కార్యదర్శి గా రాష్ట్ర మున్నూరుకాపు సంఘము గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర(రాజసభ సభ్యులు) రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తమ్ రావు నియామక పత్రం శ్రీనివాసరావు కు అందించారు పురుషోతమ్ రావు మాట్లాడుతూ సంఘానికి ఎంతో సమయం వెచ్చ%శీ%చి పాటుపడే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు అందరు కులం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమం లో మాజీ విప్ వినయభాస్కర్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో అంధకారంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం





కల్వకుర్తి.జులై 25 తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా హైదరాబాద్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో పెట్టడంజరిగింది.టిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న కల్వకుర్తి నియోజకవర్గంలో మేము కాంగ్రెస్ పార్టీ లీడర్ లం అని చెప్పుకునే నాయకులకు వ్యవసాయ మార్కెట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కనిపించడం లేదా?విగ్రహం పెట్టేటప్పుడు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల హడావుడి అంతా ఇంతఉండదు.ఇప్పుడు ఎంతోకాలంగా వ్యవసాయ మార్కెట్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి రక్త కన్నీరు పెట్టుకుంటుంది.మన ప్రాంతవాసిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టి పెరిగిన జిల్లాలో ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులు వేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇది ఘోర అవమానమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి చేసుకుంటున్న నిమ్మకు నీరెత్తినట్టు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు వ్యవహరించడం కల్వకుర్తి పట్టణంలోచర్చనీయాంశమైందిరాజీవ్ గాంధీ విగ్రహానికి నీడని ఇవ్వని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నీడనిస్తుందా? అని అనుమానాలు ప్రజలకు తలెత్తుతుంది.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి**



గణపురం జూలై 25 తరంగాలు : ఈనెల 27 న జిల్లాలో మాజీమంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పర్యటించను న్నారని ఈ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారుమాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల నేతృత్వంలో పార్టీ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

## మెడికో విద్యార్థుల సమస్యలకు మోక్షం




మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 25, (తరంగాలు) జిల్లాలోని నూతనంగా నిర్మించబడిన మెడికల్ కళాశాలలో వసతులు లేక గర్ల్స్ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు గత కొంతకాలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు అనే విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పలుమార్లు మెడికల్ కళాశాల వసతి గృహాలను సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలనుతెలుసుకున్నారు. ఎన్నోరోజులనుండి ఎదురుచూస్తున్న బాయ్స్,గర్ల్స్,హాస్టల్లను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు హాస్టళ్లకు విద్యుత్ సరఫరా మంచినీటి కనెక్షన్స్ పూర్తి చేసి వారం రోజుల్లో గర్ల్స్ బాయ్స్ హాస్టల్ కి విద్యార్థులను షిఫ్ట్ చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిపించని డ్రైడే ఫ్రైడే కార్యక్రమాం.

**పారిశుద్ధ్యాన్ని పట్టించుకోని అధికారులు.**





పాలేరు ఆర్సీ,25 జులై (తరంగాలు). తిరుమలాయపాలెం మండలంలోని గ్రామాలలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాల్సింది, కానీ ఎక్కడా నిర్వహించలేదు. పంచాయతీ కార్యదర్శి స్థానిక వైద్య సిబ్బంది డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా అట్టి పనులు ఎక్కడ జరగలేదు. గ్రామాలలోని వీధుల్లో నిలిచిన నీరు, బురదమయంగా మారి ప్రజలు నడవడానికి కూడా వీళ్లేనంత బుర్రమయంగా మారాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలోనే అత్యధికంగా విష జ్వరాల జాబితాలో జల్లేపల్లి గ్రామం మొదటి స్థానంలో ఉంది. అదే పరిస్థితి ఈ సంవత్సరము జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా అధికారులు పంచాయతీ కార్యదర్శు వైద్య సిబ్బంది కలిసి గ్రామంలోని ఉన్న మురికి వీధులను పారిశుద్ధ కార్మికులతో పరిశుభ్రంగా చేయాలని ప్రజలు అధికారులను పారిశుద్ధ్య సిబ్బందిని కోరుతున్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులు విద్య రంగాలలో ముందుకెళ్లాలి



జఫర్గడ్ ప్రతినిధి, జులై 25,(తరంగాలు): మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత ఉపాధ్యాయుల సముదాయ సమావేశం మండల స్థాయిలో ప్రాథమిక,ప్రాథమికోన్నత స్థాయి సముదాయ సమావేశం జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి కాంప్లెక్స్ హెచ్ఎం జి. పద్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి ఎంఈఓ రఘునందన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యాబోధన విద్యార్థి కేంద్రీకృతంగా బోధించాలని అదేవిధంగా పాఠ్య పుస్తకం,లైబ్రరీ పుస్తకాలకు అనుగుణంగా బోధించాలని విద్యార్థులు సమర్థవంతంగా లైబ్రరీ పుస్తకాలను చదివే విధంగా ప్రయత్నం చేయాలని ఇంగ్లీషును సరళమైన విధానంలో విద్యార్థులకు బోధించాలని ప్రధానోపాధ్యాయులు ప్రతివారం ఉపాధ్యాయుల ఉద్దేశించి సలహాలు సూచనలు ఇవ్వాలని ఈ సముదాయ సమావేశంలో నేర్చుకున్న విషయాలు తరగతి గదిలో వినూత్నంగా విద్యార్థులకు అందించాలని తెలపడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండే విధంగా అందరూ ప్రయత్నం చేయాలని మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని విద్యార్థులకు మొదటగా చదవడం రాయడంలో నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించాలని తెలపడం జరిగింది ఈ సమావేశంలో ఆర్పిలుగా పి మహేందర్ ,నాగరాజు,వెంకటేశ్వర్లు వ్యవహరించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత స్థాయి శాతం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 50% పాల్గొన్నారు. క్లస్టర్ సీఆర్పీలు పుట్ట స్వామి, ఏ సునీత,పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## జీళ్ళచెరువులో ఘనంగా వానరానికి అంత్యక్రియలు .

**ఊరేగింపు.. జలాభిషేకం చేసిన ప్రజలు.**





పాలేరు ఆర్సీ, 25జులై (తరంగాలు) పాలేరు నియోజకవర్గంలోని, కూసుమంచి మండలం. జీళ్ళచెరువు గ్రామంలో శ్రావణ శుక్రవారం విద్యుత్ షాక్ తో వానరం మృతి చెందింది. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ పైనా కోతులు తిరుగుతుండగా కరెంట్ వైర్ తగిలి ఓ పెద్ద కోతి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో గ్రామస్థులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో వానరానికి ఘనంగా అంత్యక్రియలు. నిర్వహించారు. గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహించారు. ప్రజలందరు పాల్గొని సంబురంగా అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెండ్ర అంజయ్య, మాజీ సర్పంచ్ కొండా సత్యం, అంబాల లింగయ్య, గుండమాల గాంధీ, గోపి శ్రీను, బెజవాడ శ్రీకాంత్, ఐతగాని కోటి, గోపయ్య, కిషోర్, వెంకన్న, ఎల్లయ్య, వీరబాబు, హుస్సేన్, బాలకృష్ణ, నాగేశ్వరరావు, రోశయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం

**46 మందికి పరీక్షలు జాగ్రత్తలపై అవగాహన కల్పన**



నర్సింహుల పేట, జూలై 25 తరంగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశానుసారంగా పూసలు తండాలో ఉన్న ముంగిమడుగు ఉప కేంద్రం పరిధిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 46 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించగా, ఒకరికి జ్వరం పరీక్షించి అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య విద్యా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజాత గారు మాట్లాడుతూ.. తినే ఆహార పదార్థాలు, తాగే నీటి పరిశుభ్రత చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. ఇంట్లో నీరు నిల్వ చేసే పాత్రలను శుభ్రపరిచి ఆరబెట్టాలని సూచించారు. ఈ శిబిరంలో ఎం.ఎల్.హెచ్.పి మమత, హెల్త్ సూపర్వైజర్ సుజాత, సిస్టర్ నాగలక్ష్మి, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా డ్రైనేజీలు పూడిక తీత.



పాలేరు ఆర్సీ, 25జులై (తరంగాలు ) కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో ఏళ్ళ తరబడి పూడిపోయి ఉన్న కచ్చ డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, కచ్చ డ్రైనేజీలు గత పదేళ్ళుగా పూడిక తీయకపోవడంతో అవి పూడిపోయి వరద నీరు ఇండ్లలోకి వచ్చి, చిన్న పాటి వర్షానికి జలమయమవుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు రావడం కాలనీ ఇండ్లలోకి వెళ్ళడంతో ఇళ్ళు జలమయమైయ్యాయి. దీంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పూడిక తీయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాగా నాయకులు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని, కాలనీ పరిస్థితిని వివరించి సీసీ, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, గోపి లక్ష్మయ్య, సిబ్బంది గోపి రమేష్, కత్తి వెంకటేశ్వర్లు, బాలబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో స్పాట్ అడ్మిషన్లు.



పాలేరు ఆర్సీ, 25జులై ( తరంగాలు) కూసుమంచి కేజీబీవీ నందు ఈనెల 28వ తేదీన సోమవారం నాడు ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూపు నందు 23 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు . కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారి శుక్రవారం పత్రికా విలేకరులకు తెలిపారు. ఆసక్తి గల బాలికలు టెన్త్ మెమో, టిసి, స్టడీ , సర్టిఫికెట్లు క్యాస్ట్ ,ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు,పాస్ ఫోటో తీసుకుని రావాలని కోరారు.

# కుల గణన డబ్బులు ఇప్పించండి సార్

### మండల ఉపాధ్యాయులు

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు వినతిపత్రం



నర్సింహులపేట, జులై. 25 తరంగాలుమండలంలోని వివిధ గ్రామాలలో కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు నేటివరకు కులగణన చేపట్టిన డబ్బులు చెల్లించలేదని ఇప్పటికైనా మాకు మా డ్యూటీతో పాటు అదనంగా డ్యూటీ చేశామని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ కు పీ ఆర్ టి యూ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్, కార్యదర్శి కొండ సంజీవ. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి. తో పాటు మరియు ఉపాధ్యాలు వినతిపత్రం శుక్రవారం అందజేశారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ ఆర్సి, జులై 25,తరంగాలు: భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు.విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు

పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ,పరిస్థితులకు తగ్గట్టుగా స్పందించాలని,మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,గత మార్చిలో డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని,బయోటెక్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలిపారు.కనగల్ తిప్పర్తి లలో జూనియర్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



వర్ధన్నపేట ప్రతినిధి, జులై 25, తరంగాలు:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వర్ధన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు.చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని, రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు అని తెలిపారు.సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం
- కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- పల్లె వెలుగు బస్సు ప్రారంభం
- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్






నర్సింహులపేట,జులై25(తరంగాలు:
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ 1.43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేశారు.అనంతరం మహబూబాబాద్ నుండి నర్సింహులపేట వయా తొర్రూరు వెళ్ళుటకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు.శ్రీ వెంకటేశ్వర కళ్యాణ వేదికలో మండల వ్యాప్తంగా మంజూరైన 978 రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దూసుకుపోతుందని అన్నారు.కొల్ల గొట్టిన సొమ్ముతో కేసీఆర్ కుటుంబం బాగుపడిందని ఫామ్ కొని లక్షల కోట్లు అక్రమ సంపాదన సంపాదించారని అన్నారు.ప్రతి పనులకు బిల్లులు పెండింగ్ పెట్టారని గత ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. నియోజకవర్గంలో రూ.500 కోట్ల నిధులను తీసుకువచ్చి పనులు చేస్తున్నామని అన్నారు. దానిలో రూ.200 కోట్లతో అయ్యగారి పల్లిలో ఇంటిగ్రేటెడ్ కళాశాలకు భూమి పూజ చేశామన్నారు.మరిపెడ మండలంలో మున్సబ్ కోర్టు,వంద పడకల ఆసుపత్రిని తీసుకొస్తున్నావ న్నారు.వివిధ శాఖల ద్వారా రూ.250 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు.ప్రతి గ్రామంలో 30 నుంచి 60 లక్షల సిసి రోడ్ల పనులు ఐమాక్స్ లైట్లు వేశామన్నారు.22 వేల కోట్లను రైతులకు ఖాతాలో వేశామన్నాం ు.నర్సింహులపేట మండలంలో 9,248 మందికి రూ.31 కోట్లతో రైతు రుణ మాఫీ అందించామని,రైతు భరోసా ద్వారా రూ.11కోట్లతో 3,394మందికి బరోసా వేశామన్నారు.403 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని,785 మంది రైతులకు సన్నాలకు రూ 2.14లక్షల బోనస్ వేశామన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం అని ఒక్క వార్డు సభ్యుడుని పోనివ్వకుండా కార్యకర్తలు కష్టపడాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పోలిక విద్యాసాగర్,తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక,మండల విద్యుత్ అధికారి పాండు నాయక్,పంచాయతీ రాజ్,హౌ సింగ్ ఏఈలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్,కడుదుల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,దాసరోజు రాజశేఖ ర్,దస్రు నాయక్,చిర్ర సతీష్,వెన్నం రవీందర్ రెడ్డి,రజనీ కాంత్ రెడ్డి,పొన్నం శ్రీకాంత్,రేఖ అనిల్,మహబూబ్ ఖాన్,మైదం మల్లయ్య, గుండా గాని వెంకన్న తోట సురేష్,నెలకుర్తి చంద్రారెడ్డి, రణధీర్ రెడ్డి,వెలిశాల యాకన్న,కమటం వెంకన్న,పల్లెల శ్రీనివాసరావు ,చల్ల మధు,మంచినీళ్ళ రఘు,గౌని యాదగిరి,గుండాల భిక్షం,కాస యాకయ్య నీలం ధనంజ. శేరి రామకృష్ణ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన
- ఎన్ డి పి ఎస్ చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటూ నిందితులకు శిక్ష పడే విధంగా పని చేయాలి.
- జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ నేర సమీక్షా సమావేశం




నల్గొండ ఆర్సి,
జూలై 25,తరంగాలు: జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి పోలీసు అధికారులకు సూచించారు.జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ అదికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ,సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ / ఎస్టి కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు.జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి,పగలు పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రౌడీ షీట్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి,జూదం,పీడీఎస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ లు నర్సింగరావు, శివ నాయుడు చే ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులలో చట్ట ప్రకారం నిందితులను సెర్చ్ చేసే విధానం, స్వాధీన పరుచుకున్న గంజాయిని సీజ్ చేయు సమయంలో సంబంధిత అధికారులు,పంచుల సమక్షంలో చేయవలసిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం నిందితులకు కోర్టులో శిక్ష ఎలా పడాలఅనే తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్ ,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి, శివ రాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి, డిఎస్పీ రవి, సీఐలు, యస్.ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# శీర్షిక ఎందుకనో..?

క్షుద్బాధతో భిక్షాందేహి అని చేయి చాపితే
ఛీదరించుకుంటున్నారు
దొంగ బాబాలు చేయిచాపి చాపకముందే కోట్లు
కుమ్మరిస్తారు

తినేందుకు ఏమిలేక ఆకలై అడిగితే అది ముష్టేనట
బడా బాబులు అడిగితే అది భక్తేనట

కొబ్బరి కాయలు, పూలదండలు అమ్మేవాళ్ళ వద్ద
గీచిగీచి బేరాలాడుతుంటారు
దేవుడి హుండీలో దక్షిణ పూజ టిక్కెట్ వద్ద
బేరసారాలు గుర్తుకురావంటారు

విలాసవంతమైన సూపర్ మార్కెట్లో సరకులు కొని
మారు మాట్లాడకుండా బిల్లు కట్టుతారు
చిన్న చితక కిరాణా కొట్టులో గీచిగీచి బేరంఆడి
సరకులు కొని బిల్లు కట్టుతారు
ఎందుకనో
ఈ వ్యవస్థ మారాలని కోరుకుంటూ



రచన ??మంజుల పత్తిపాటి.
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218

## మత్తు పదార్థాల నివారణకు చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, 25 జూలై, తరంగాలు: మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువత లో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పి సీఈవో రామిరెడ్డి,డిఇఓ జ్ఞానేశ్వర్, డి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు , పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ ప్రతినిధి,జూలై 25, తరంగాలు: ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

జయపుర,జూలై25:రాజస్థాన్ లోని ఝాలవర్ లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు– తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సంబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

న్యూఢిల్లీ,జూలై25: అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు, మహిళ స్వశక్తి భవనాలకు మరమత్తులు చేపట్టండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని మెప్మా భవనాల భౌతిక స్థిగతులపై సమీక్ష...
- టాస్క్ వారిచే నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణ...



వరంగల్ ప్రతినిధి, 25 జూలై, తరంగాలు: కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు( సి ఆర్ సి), మహిళ స్వశక్తి భవనాలకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని మెప్మా భవనాల భౌతిక స్థిగతులపై మెప్మా బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు చెందిన కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు (సి ఆర్ సి) లు, మహిళ స్వశక్తి భవనాలకు ఏమైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే పూర్తి చేయించి స్కిల్ ట్రైనింగ్ లతో పాటు పట్టణ, స్లమ్ సమాఖ్యల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎస్ హెచ్ జీ సభ్యులకు శిక్షణతో పాటుగా సమావేశాలు నిర్వహిం చుకునే విధంగా భవనాలు అందుబాటులో ఉండాలని, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో కొత్తవాడ, సొసైటీ కాలనీ, శివనగర్ లక్ష్మీపురం రంగ సాయి పేట, ఉర్సు లలో 4 సి ఆర్ సి సెంటర్లు 2 మహిళ స్వశక్తి భవనాలు కలవని, వీటిలో మరుగు దొడ్లు, బాత్ రూమ్ సౌకర్యాలు కల్పించడం తో పాటు శిక్షణ సమయం లో ప్రొజెక్టర్ల ద్వారా ట్రైనింగ్ ఇవ్వడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోచమ్మ మైదాన్ ప్రాంతంలో గల బల్దియా వార్డు ఆఫీసు పై అంతస్తులో టాస్క్ (టాస్క్ – తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) వారిచే జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇవ్వడానికి ఐ టి హబ్ ను ఏర్పాటు చేసి స్కిల్ ట్రైనింగ్ అందజేయాలని, ఇందుకు అనుగుణం గా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ జోనా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఈ ఈ శ్రీనివాస్ , హౌసింగ్ పిడి గణపతి, డి ఈ లు రాజ్ కుమార్,రంగారావు, డి ఏం సి రేణుక,టి ఎం సి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రయోగశాల

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **పీఎం శ్రీ మామునూర్ జవహర్ నవోదయ విద్యాలయంలో సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్**








వరంగల్ ప్రతినిధి, 25 జూలై, తరంగాలు: విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం మామునూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ( సంకల్ప్) ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలను పీఎం శ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

అమరావతి,జూలై25రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది. ..అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది. ..పాత -టె-ండర్లు రద్దు చేయలేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించ లేదు. ..న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేం దుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరిఁచాల్సి వచ్చింది ..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోం యన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభి ంచాం. ..ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ..అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి.. .నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారు కానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు గా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురాను న్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు- చేయనున్నాయి...ఇలా అవ ంరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.





# సూచీలకు భారీ నష్టాలు..



యూకే-భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ అంతార్జాతీయంగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఈ వారాన్ని సూచీలు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి.అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపించాయి. యూకే-భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ అంతార్జాతీయంగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు

. దీంతో ఈ వారాన్ని సూచీలు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా భారీగా నష్టాలను మూటగట్టుకున్నాయి.

# మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్..





ఒడిదుడుకుల్లో ఉన్న ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. ఈసారి మరో 25 వేల మందిని తొలగించేందుకు సంస్థ రెడీ అవుతోందని అంతర్జాతీయ మార్కెట్‌లో కథనాలు వెలువడుతున్నాయి.
మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్.. ఈసారి ఏకంగా 25 వేల మంది..ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది.సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుం టున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తు న్నామని అన్నారు.ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణా ళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్య కలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది.ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడించింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది.

# బిలియనీర్‌గా మారిన ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్



ఆల్ఫబెట్ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ మరో అరుదైన ఘనత సాధించారు. ఆయన నికర సంపద విలువ బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఇంతటి సంపదను ఆర్జించిన అతికొద్ది మంది నాన్ ఫౌండర్ సీఈఓల్లో ఒకరిగా సుందర్ పిచాయ్ గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ మరో ఘనత సాధించారు. ఇటీవల ఆయన సంపద విలువ 1.1 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఆల్ఫబెట్ సంస్థ షేర్లు దూసుకుపోవడంతో సుందర్ పిచాయ్ సంపద విలువ కూడా అదే స్థాయిలో పెరిగింది.2023 నుంచి ఆల్ఫబెట్ సంస్థ షేర్లు లాభాల బాటలోనే పయనిస్తున్నాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ వ్యవధిలో ఇన్వెస్టర్లకు 120 శాతం మేర లాభాలు వచ్చాయి. ప్రస్తుతం ఆల్ఫబెట్ షేర్లు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతున్నాయి. ఫలితంగా సంస్థకు చెందిన ఉన్నతాధికారుల ఆస్తుల విలువ కూడా ఇదే స్థాయిలో పెరిగింది. ఈ క్రమంలో బిలియన్ డాలర్ల పైచిలుకు సంపద కలిగిన అతికొద్ది మంది నాన్ ఫౌండర్ టెక్ సీఈఓల్లో సుందర్ పిచాయ్ కూడా ఒకరిగా నిలిచారు. గురువారం త్రైమాసిక ఫలితాలు వెలువడిన తరువాత కంపెనీ షేర్లు 4.1 శాతం వరకూ పెరిగాయి.
ఎనలిస్టుల అంచనాలకు మించి షేరు ధర దూసుకుపోయింది. ఇక పిచాయ్‌కు ఆల్ఫ్‌బెట్‌లో 0.02 శాతం వాటా ఉంది.

# మెదడుకు మేత



**భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు.**

బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి.


క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది.

భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి.

రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి.

ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది.

# రోజూ గంటల తరబడి కూర్చుని పని చేస్తున్నారా..?



ప్రస్తుతం చాలా మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఒకప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసే ఉద్యోగాల్లో ఉండేవారు. మన పూర్వీకులు చేతి వృత్తులు, వృత్తి పనులు చేసేవారు. దీంతో వారికి రోజూ శారీరక శ్రమ ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. ఎక్కడ చూసినా కంప్యూటర్లు వచ్చేశాయి. దీంతో మన పని చాలా తేలికైపోయింది. శారీరక శ్రమను మొత్తానికే తగ్గించేశారు. నూటికి 90 శాతం మంది కూర్చుని చేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు లేదా నైట్ షిఫ్ట్ అయితే రాత్రి నుంచి ఉదయం వరకు కూర్చుని గంటల తరబడి పనిచేస్తున్నారు.
అయితే అంతా బాగానే ఉన్నా ఇలాంటి జీవన విధానం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. రోజూ శారీరక శ్రమ కచ్చితంగా ఉండాలని అంటన్నారు. రోజుకు 8 గంటల కన్నా ఎక్కువగా కూర్చుని పనిచేసే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు. రోజుకు 8 గంటలకన్నా ఎక్కువగా కూర్చుని పనిచేస్తే మన వెన్నెముక ఆకారం మారుతుందని వైద్య



నిపుణులు అంటున్నారు. ఎక్కువ సేపు కూర్చుని ఉండడం వల్ల వెన్నెముక కండరాలు బలహీనంగా మారిపోతాయి. అలాగే పొట్ట, ఛాతి దగ్గర ఉండే కండరాల పటుత్వం తగ్గిపోతుంది. ఆయా భాగాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక వెన్నెముక ఆకారం పోతుంది. దీంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. అలాగే చూపులో కూడా తేడా వస్తుంది. దృష్టి తగ్గుతుంది. తలనొప్పి సమస్య అధికంగా వస్తుంటుంది. రోజూ శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి కొన్ని సంవత్సరాలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అలాంటి వారికి ముందుగా బీపీ వస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ ముప్పు పెరుగుతుంది. ఏదో ఒక సమయంలో గుండె పోటు వస్తుంది. ఫలితంగా ప్రాణాంతకం అవుతుంది. కనుక రోజూ శారీరక శ్రమ ఉండాలని అంటున్నారు.

షుగర్ వచ్చే అవకాశం..

గంటల తరబడి కూర్చుని పనిచేసేవారిలో కాళ్లలో రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక ఆయా భాగాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీంతో వెరికోస్ వీన్స్ సమస్య వస్తుంది. అలాగే ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు అధికంగా బరువు పెరుగుతారు. శరీరంలో కొవ్వు చేరుతుంది. కండరాలు, ఎముకలు సైతం బలహీనంగా మారుతాయి. తీవ్రమైన నొప్పులు వస్తాయి. ఆయా భాగాలను కదిలించాలంటేనే నొప్పిగా ఉంటుంది. గంటల తరబడి కూర్చుని పనిచేయడం జీర్ణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడుతుంది. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మానసికంగా ఒత్తిడి అధికంగా ఉంటుంది కనుక నిద్రపై ప్రభావం చూపిస్తుంది. నిద్ర సరిగ్గా పోలేకపోతుంటారు. డిప్రెషన్, ఆందోళన బారిన పడతారు.

**ఇలా చేయండి..**

ఆయా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ కనీసం 30 నిమిషాల పాటు ఏదైనా తేలికపాటి వ్యాయామం అయినా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పనిచేసే సమయంలో వీలైనంత వరకు లేచి తిరిగే ప్రయత్నం చేయాలి. మధ్య మధ్యలో కాసేపు విరామం తీసుకోవాలి. ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లను ఉపయోగించండి. సొంత వాహనాలు కాకుండా వీలున్నంత వరకు ప్రజారవాణాకు ప్రాధాన్యం ఇవ్వండి. మధ్యాహ్నం భోజనం చేయగానే సీట్‌లో కూర్చుని పనిచేయకుండా కాసేపు నిలబడి ఉండండి. ఆఫీసుల్లో మీటింగ్స్ పెడితే నిలబడి ఉండండి. రాత్రి పూట వీలైనంత త్వరగా నిద్రించేందుకు ప్రయత్నించండి. ఈ సూచనలు పాటిస్తే భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# వార్ -2 ట్రైలర్ విడుదల

## అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్





జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది.

# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే.





తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు. అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.




# నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా

## నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి



నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. 'అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. 'ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్లు- తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.

# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.




# విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.